## 36-39 అధ్యాయాల సమీక్ష:

# హిజ్కియా గ్రంథము ఒక చారిత్రాత్మక వంతెన

హిజ్కియా తన ఇరువదియైదవ ఏట క్రీ.పూ. 715లో యూదాకు రాజైనాడు. తర్వాత ఇరువది తొమ్మిది సంవత్సరాలు పరిపాలించాడు (2 రాజులు 18:1, 2). మనకేం చెప్ప బడిందంటే "అతడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయందు విశ్వాసముంచినవాడు; అతని తరువాత వచ్చిన యూదా రాజులలోను అతని పూర్వికులైన రాజులలోను అతనితో సమమైనవాడు ఒకడును లేడు" (2 రాజులు 18:5). అతని పరిపాలన ప్రారంభకాలంలో అతడు దేవుని మందిరాన్ని మరమ్మత్తు చేయించడానికి పూనుకున్నాడు (2 రాజులు 18:4). దేవుని మందిరంలో పూజలు పునస్కారాలు యధావిధిగా జరగడాన్ని పునరుద్ధరించాడు. సంవత్సరాంతపు తీర్థ యాత్రలు, సంవత్సరాంతపు పండుగలు జరుపుకోవడానికి ఇశ్రాయేలీయులను ఆహ్వానించాడు (2 దినవృత్తాంతములు 29:3; 30:1). అధికారులను మరియు ప్రజలను హిజ్కియా యెహోవా మందిరమునకు నడిపించెను (2 దినవృత్తాంతములు 29:20). అతని పరిపాలన గురించి సంక్షిప్తంగా యిలా చెప్పవచ్చు: "హిజ్కియా యూదా దేశమంతటను ఈలాగున జరిగించి, తన దేవుడైన యెహోవా దృష్టికి అనుకూలముగాను యథార్థముగాను నమ్మకముగాను పనిచేయుచు వచ్చెను. తన దేవుని ఆశ్రయించుటకై దేవుని మందిర సేవవిషయమందేమి ధర్మశాస్త్రవిషయమందేమి ధర్మమంతటి విషయమందేమి తాను ఆరంభించిన ప్రతి పని అతడు హృదయపూర్వకముగా జరిగించి వర్థిల్లెను" (2 దినవృత్తాంతములు 31:20, 21).

అష్షూరు రాజుమీద హిజ్కియా తిరుగుబాటుచేశాడు (2 రాజులు 18:7). హిజ్కియా పద్నాలుగవ సంవత్సరమున యూదాపై దండెత్తినాడు (2 రాజులు 18:13). 36వ అధ్యాయంనుండి 39వ అధ్యాయం వరకు జరిగిన సంఘటనలన్నియు ఈ కాలంలోనే సంభవించాయి.

ఈ అధ్యాయాలన్ని చారిత్రాత్మక ఘట్టాలకంటె ఎక్కువ మోతాదులోఉన్నాయంటూ పండి తులు అభిప్రాయపడుతున్నారు. యెషయా యొక్క మొదటి తర్వాత ప్రవచనాలను కలుగుతున్న ఒక వంతెన వలె ఆ వివరాలు ఒకదానికొకటి పొందుపర్చబడియున్నాయి. 35వ అధ్యాయం మొదలుకొని అష్షూరు ప్రవచనంలో చోటుచేసుకున్నది. 36 మరియు 37 అధ్యాయాల్లో అష్షూరు వారి అంతం విపత్కర పరిస్థితులను గురించిన వివరణలున్నాయి, ఆ సమయంలోనే హిజ్కియా దేవునిపట్ల కనుపర్చిన విశ్వాస నమ్మకాలకు జవాబులభించింది. ఎలాగైనా సన్హెరీబు ఓడిపోయినాడు. ఇక 38 మరియు 39వ సంత్సరములో బబులోను ప్రభావంలోనికి వచ్చింది. ఈ విషయం యెషయా ప్రవచనంలో చూచాయగా చోటుచేసుకొంది.

36 నుండి 39 అధ్యాయాలు అనుకున్నంత క్రమంలో లేవు. 38 మరియు 39 అధ్యాయాల్లో పేర్కొనబడిన సంఘటనలు 36 మరియు 37వ అధ్యాయాల్లో వర్ణించబడిన దండయాత్రకు ముందుగా జరిగి యుండవచ్చు.

2 రాజులు 18:13-19:37 మరియు 2 దినవృత్తాంతములు 32:1-22 ఈ

సంఘటనలే వివరించబడ్డాయి. 2 రాజులు గ్రంథంలోని వివరణలు యెషయా తెల్పుచున్న వివరాలకు పోలికలుగావున్నాయి. ఈ సందర్భంగా ఎవరు ఈ వివరాలన్ని మొదట వ్రాశారు. ముఖ్యంగా దండయాత్ర గురించి ఒకవేళ వివరాలన్ని అరువు తెచ్చుకున్నారా అని కూడ అపోహలు కలిగాయి. కాని యిక్కడ చివరిగా చెప్పగల్గుచుండేదేమనగా, ఈ అధ్యాయాలన్ని యెషయా మాత్రమే వ్రాశాడు.

## సన్హెరీబు యొక్క దండయాత్ర

ఐగుప్తు యూదా చేసిన తిరుగుబాటును అణగద్రొక్కడానికి సన్హెరీబు తన సేనలను దక్షిణంగా నడిపించాడు. అతడు ఐగుప్తీయులను ఎల్తెకా అను స్థలం నొద్ద ఓడించి తీర ప్రాంతాల్లోవున్న పట్టణాలను హస్తగతం చేసుకున్నాడు. హిజ్కియా సైన్యాలు ఏవిధంగానూ ప్రతిఘటించుటకు వీలులేకుండ యెరూషలేము ముట్టడించబడింది. సన్హెరీబు నమోదుచేసిన వివరాల్లో అతడు ఎంతో అతిశయంతో యిలాగు చెప్పుట చూస్తాం, “అయ్యో నేను ఒక పంజరంలో చిక్కుకున్న పక్షివలెయున్నాను” అంటూ హిజ్కియా అనడం, సన్హెరీబుకి హిజ్కియా కప్పం చెల్లించాడు అంటే ఏదో శాంతి సంబంధాలు సంధి చేసుకోవడానికి కాని సన్హెరీబు యింకా కఠినంగా వ్యవహరించాడు. రబ్షాక్ ప్రజలను కించపర్చడానికి ప్రయత్నించాడు కాని దేవునియందు పరిపూర్తి విశ్వాసం వుంచవలసిందిగా యెషయా హిజ్కియాకు చెప్పినాడు. సన్హెరీబు యెరూషలేంనుండి తన బలగాలను ఉపసంహరించుకున్నాడు కాని యూదా యొక్క నలుబది ఆరు ఆక్రమిత పట్టణాల్లోనుండి 200,150 మందిని చెరగొనిపోయాడు.

